నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

సోమవారం 6 నవంబర్ 2023 | MONDAY, NOVEMBER 6, 2023 | NIZAMABAD | పేజీలు PAGES : 12







పచ్చలనడ్కుడలో మాట్లాడుతున్న మంత్రి వేముల



మంత్రికి బోనాలతో స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

- గ్రామాల్లో సుడిగాలి పర్యటనలు
- నీరాజనాలు పలుకుతున్న ప్రజలు
- గులాబీ పార్టీకి మద్దతుగా కొనసాగుతున్న ఏకగ్రీవ తీర్మానాలు
- ఆత్మీయ సమ్మేళనాలతో అన్ని వర్గాల వారితో మమేకం
- స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్న ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు

# బీఆర్‌ఎస్ దూకుడు

## ప్రచారంలో దూసుకెళ్తున్న అభ్యర్థులు


-లోపలి పేజీల్లో..




వర్ని మండలం సిద్దాపూర్‌లో ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

**బీఆర్‌ఎస్** పార్టీ అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. గ్రామాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. చేసిన అభివృద్ధిని వివరిస్తూ మ్యానిఫెస్టోలోని అంశాలతో కలిగే ప్రయోజనాలను తెలుపుతూ ముందుకు సాగుతున్నారు. బీఆర్‌ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి కండ్ల ముందే కనబడడం.. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందడంతో అభ్యర్థులకు జనం నీరాజనం పలుకుతున్నారు. ప్రచారానికి వెళ్లిన ప్రతిచోటా స్వచ్ఛందంగా తరలివచ్చి ఘన స్వాగతం పలుకుతున్నారు. ఆదివారం స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి వర్ని మండలంలో, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి వేల్పూర్‌లో, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి డొంకేశ్వర్‌లో ప్రచారం నిర్వహించారు. అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా ఆత్మీయ సమ్మేళనాలతో జనం వద్దకు వెళ్లారు. కామారెడ్డిలో నిర్వహించిన మైనారిటీలు, పద్మశాలీ, గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనాల్లో హోంమంత్రి మహమూద్ అలీ, మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ రమణ, వేర్వేరుగా పాల్గొన్నారు. బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా పార్టీలో చేరుతున్నారు.



మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా



డొంకేశ్వర్ మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి